www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 31 జనవరి 2025

5

కాకినాడ

జర్నలిస్టు సలీం మృతిపై విచారణ జరపండి

ప్రజాశక్తి - పెద్దాపురం

జర్నలిస్టు షేక్ సలీం మృతిపై విచారణ జరిపించాలని గురువారం అతని కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు డిఎస్‌పి శ్రీహరిరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 9వ తేదీన స్థానిక బ్రిడ్జ్ కాలువలో సలీం పడిపోయారని, జనవరి29 వ తేదీన పాత బొంబాయి చెరువు కాలువలో లభ్యం కావడంపై అనుమానాలు ఉన్నాయన్నారు. 20 రోజులపాటు కాలువలో ఉన్నప్పటికీ కుళ్ళిపోకుండా ఉండటాన్నారు. కిలోమీటర్ మేర లాకులు దాటి మృతదేహం లభ్యం కావడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని విచారణ జరిపించి సలీం కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సలీం భార్య ఈశ్వరి, జర్నలిస్టు సంఘ నాయకులు పాల్గొన్నారు.

సకాలంలో వసూలయ్యేనా..?

- ఎరుకుపోయిన పన్ను బకాయిలు
- అభివృద్ధి పనులకు ఆటంకం
- ముంచుకొస్తున్న గడువు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

2024-25 ఆర్థిక సంవత్సరానికి తాళ్లరేవు మండలంలో సుమారు రూ.20.32 కోట్ల ఇంటి పన్నుల బకాయిలు ఉండగా ఇప్పటి వరకూ కేవలం 22 శాతం అంటే రూ.4.49 కోట్లు మాత్రమే వసూలు అయింది. ఇంకా రూ.15.83 కోట్లు వసూలు కావాల్సి ఉంది. ఇలా పలు పంచాయతీల్లో భారీగా పన్నుల బకాయిలు పేరుకుపోయాయి. ఇప్పటికే పలు గ్రామాలు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో ఇటు పన్నులు వసూలు కాక, అటు ప్రభుత్వం నుంచి సక్రమంగా నిధులు విడుదల కాక అభివృద్ధి కుంటుపడుతున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ నిధులతో పల్లె పండగ పేరుతో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు మినహా ఇతర ఏ పనులు ఎక్కడా సాగడం లేదు. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పన్నుల వసూళ్లను వేగవంతం చేసి అభివృద్ధి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వేగవంతమైతేనే...

కాకినాడ జిల్లాలో 385 పంచాయతీల్లో 667 ఆవాసాలున్నాయి. పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పంచాయతీల్లో పన్నుల బకాయిల వసూళ్లు నత్తనడకన సాగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో 2 నెలల గడువుంది. ఈ నేపథ్యంలో పన్నుల వసూళ్లను వేగవంతం చేస్తేనే అభివృద్ధికి ఆస్కారం ఏర్పడుతుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేస్తున్న నేపథ్యంలో అధికారులు పన్నుల వసూళ్లపై పూర్తిస్థాయిలో దృష్టిని సారించాలని ప్రజలు కోరుతున్నారు. సిబ్బంది కొరత, పర్యవేక్షణ లోపాలతో పలు గ్రామపంచాయతీల్లో పన్ను బకాయిలు పేరుకుపోతున్నా వాదనలు వినిపిస్తున్నాయి. ఓవైపు పన్నులు వసూలు కాకపోవడం, మరోవైపు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో అనేక పంచాయతీలు నేటికీ సిబ్బందికి సక్రమంగా జీతాలు సైతం చెల్లించలేక పోతున్నాయి. ఇలా జిల్లాలో అనేక పంచాయతీలు డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

43.76 శాతమే వసూళ్లు

జిల్లాలో ఇంటి పన్నులు, పన్నేతర బకాయిలు ఇప్పటి వరకు కేవలం 43.76 శాతం మాత్రమే వసూలు చేయగలిగారు. మరో రెండు నెలల గడువులో మిగిలిన పన్నులు ఎలా వసూలు చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. సుమారు రూ.70.73 కోట్లు బకాయిలు ఉండగా ఇప్పటి వరకు రూ.30.95 కోట్లు మాత్రమే వసూలు చేయ గలిగారు. ఇంకా 56 శాతానికి పైగా అంటే దాదాపు రూ.39.78 కోట్లు వసూలు కావాల్సి ఉంది. ఇంటి పన్నుల రూపంలో దాదాపు రూ.60. 84 కోట్లు రావాల్సి ఉండగా ఇప్పటి వరకు సుమారు రూ.28.32 కోట్లు అంటే 46.55 శాతం కలెక్షన్ అయింది. ఇంకా రూ.32.52 కోట్లు బకాయిలు రావాల్సి ఉంది. సామర్లకోట, కిర్లంపూడి, పెద్దాపురం, తుని, కాకినాడ రూరల్, మండలాలు బాగా వెనకబడి ఉన్నాయి. అలాగే ఇళ్లు, వాణిజ్య భవనాలు, హోర్డింగ్‌లు, ట్రేడ్‌లైసెన్స్‌లు, ప్రయివేటు కుళాయి కనెక్షన్ల నుంచి మొత్తం ఆరు రకాల పన్నులు వసూలు చేస్తారు. వీటిని పన్నేతర బకాయిలు అంటారు. ఇవి కూడా జిల్లాలో ఎక్కువగా పేరుకుపోయి ఉన్నాయి.దాదాపు రూ. 9.88 కోట్లు రావాల్సి ఉండగా ఇప్పటి వరకూ 26 శాతం మాత్రమే అంటే సుమారు రూ.2.62 కోట్లు మాత్రమే వసూలు అయింది. ఇంకా రూ.7.25 కోట్లు రావాల్సి ఉంది.

కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తేనే...

పంచాయతీల్లో వీధి దీపాలు నిర్వహణ నుంచి పారిశుధ్య కార్మికుల జీతాలు, బ్లీచింగ్, ముగ్గు, మంచినీటి పథకాల మరమ్మతులు వంటి పనుల కోసం సాధారణ నిధులు వినియోగించుకోవాల్సి ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో మేజర్ పంచాయతీలు సైతం డబ్బులు లేక విలవిల లాడుతున్నాయి. పలు మైనర్ పంచాయతీల్లో అయితే మౌలిక సదుపాయాలను తీర్చుకోవడానికి కూడా ఇబ్బందులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తక్షణ స్పందించి పన్నుల వసూళ్లను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పిఠాపురం సమావేశంలో మాట్లాడుతున్నయూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్

ఉపాధి హామీ పనులు కల్పించాలి

ప్రజాశక్తి - పిఠాపురం, కరప

ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు వెంటనే కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని విరవాడ పిహెచ్‌సి కాలనీ కమ్యూనిటీ హాల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిఠాపురం మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షులు రుద్రవరపు భూలోకం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మికులు ఇతర పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పై గ్రామాల వారీగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కనీసం 150 రోజులు పని కల్పించాలని, రూ.500 ఖచ్చితంగా వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు వేతనాలు పెంచాలని, మేట్లకు పారితోషకం ఇవ్వాలని కోరారు. గతంలో ఇచ్చిన మాదిరిగానే పరికరాలు, టెంట్‌లు, మెడికల్ కిట్లు పని ప్రదేశంలో ఏర్పాటు చేయాల న్నారు. పి.తిమ్మాపురం, మంగితుర్తి తదితర గ్రామాల్లో స్మశాన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.సింహాచలం, మండల నాయకులు డెక్కల లాజరు, మేడపాటి చంటిబాబు, ఎం.ఆశీర్వాదం, దవ్వాల కృష్ణ, జి.సుబ్రహ్మణ్యం, డి.సుబ్బు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కరప సంఘం మండల సమావేశం స్థానిక రామాలయం వద్ద చోడిశెట్టి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడారు. మండలంలో మేట్లను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కూలీలతో సమావేశాలు నిర్వహించి ఎంపిక చేయాలని అన్నారు. రాబోవు సీజన్లో ఉపాధి కూలీలకు పని దినాలు కల్పించి వేతనం రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మందనకు జగ్గరాజు, దేవి వెంకటరమణ, వేపకాయల వెంకట్రావు, ఆచంట వెంకన్న, నున్న చంద్రావు, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, పాటినీడి భూలోకరాయుడు, తుమ్మలపల్లి సూరిబాబు పాల్గొన్నారు.

ఆదిత్యలో జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీలో నేడు, రేపు జరిగే ఐడియాథాన్ జాతీయ స్థాయి సదస్సు గురువారం ప్రారంభం అయింది. ఎఐసి-టిహెచ్‌యుబి ఫౌండేషన్, టెక్కీబాట్ సంస్థల భాగస్వామ్యంతో ఈ సదస్సు జరుగుతోంది. ఈ కార్యక్రమంలో పరిశ్రమ 4.0 సాంకేతికతలను, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్, ఆటోమొబైల్ ఆటోమేషన్ మొదలైన వాటిని ఉపయోగించి వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించేందుకు తమ సృజనాత్మక ఆలోచనలు ప్రదర్శించనున్నారు. ఈ ఐడియా థాన్ కార్యక్రమం, విద్యార్థులకు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించే అవకాశం కల్పిస్తూ, వారికి ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమం అవకాశం కలిగిస్తుందని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. భారతదేశంలో ఉన్న ప్రతిభా లక్షణాలను, జ్ఞానాన్ని, సాంకేతికతలను సమీకరించి, యువతకు పరిశ్రమ 4.0 నైపుణ్యాలను నేర్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆదిత్య ప్రో ఛాన్సలర్ డాక్టర్ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరబాద్ టి హబ్ సిఇఒ రాజేష్‌కుమార్ అడ్ల, టెకీబోట్ ఫౌండర్ సిఇఒ నల్లమిల్లి వెంకటరెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డీన్‌లు, విభాగ అధిపతులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న యాజమాన్య ప్రతినిధులు

రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్‌గా రామారావు

ప్రజాశక్తి - కాకినాడ

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ నూతన చైర్మన్‌గా వైడి.రామారావు ఎన్నిక అయ్యారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్య నిర్వాహక వర్గ సమావేశంలో రామారావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటివరకు చైర్మన్‌గా ఉన్న డాక్టర్ ఎ.శ్రీధర్ రెడ్డి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో గత 26 సంవత్సరాలుగా రెడ్ క్రాస్‌తో అనుబంధం కలిగి 8 సంవత్సరాలుగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా శాఖ, కాకినాడ జిల్లా శాఖ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న రామారావును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వైడి రామారావును రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ సభ్యులు, జిల్లా శాఖ సభ్యులు, పట్టణ ప్రముఖులు అభినందించారు.


రామారావును సత్కరిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఉమర్‌ఆలీషా

పాలు, పండ్ల పంపిణీ

ప్రజాశక్తి - పిఠాపురం

విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమి పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా మాతృమూర్తి జేహర భేగం 7వ వర్ధంతి సందర్భంగా అజిమా జహారమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా, అజిమా జహారమ్మ సేవా సంస్థ అధ్యక్షులు అహ్మద్ ఆలీషా సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమర్ ఆలీషా మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న వారికి సాయం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత, కుటుంబ సభ్యులు హుస్సేన్ షా, ఖలీల్ షా, బాదుషా, ఆసుపత్రి సిబ్బంది, పీఠం సభ్యులు రేఖా ప్రకాష్, అల్లవరపు నగేష్, సానబోయిన కృష్ణకుమార్, పెదపూడి చంటి పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య తెలిపారు. సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - కాకినాడ

మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకూ జిల్లాలో జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని డిఆర్‌ఒ జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. గురువారం పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్‌లో రెవెన్యూ, విద్యా, వైద్య ఆరోగ్యం, పోలీస్, విద్యుత్, ఎపిఎస్‌ఆర్‌టిసి, పోస్టల్ ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 5 నుంచి 19 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి1 నుంచి 20 వరకూ థియరీ పరీక్షలు జరగనున్నాయన్నారు. ఈ పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. కాకినాడ జిల్లాలో ప్రయోగ పరీక్షలకు 89, పబ్లిక్ పరీక్షల నిమిత్తం 56 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలు అన్ని సక్రమంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్షా సమయంలో నిరంతరాయముగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. ప్రశ్నాపత్రాల తరలింపులో తగిన ఎస్కార్టు, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. విద్యార్థుల సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఎపిఎస్‌ఆర్‌టిసి పరీక్షా కేంద్రాలు దృష్టిలో ఉంచుకుని ఆయా రూట్లలో తగినన్ని బస్సులను కేటాయించాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణలో అవసరమైన ఇన్విజిలేటర్ల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌ఐఒ జిజికె.నూకరాజు, కాకినాడ జిల్లా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రత్యేక అధికారి కె.అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఒ వెంకటరావు

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల న్యాయ సేవాధికార సంస్థ పరిధిలో ఉన్న రంగంపేట, జగ్గంపేట, గండేపల్లి, పెద్దాపురం మండలాల నుంచి అర్హులైన న్యాయ సేవ కార్యకర్తల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, 7 వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 4వ తేదీలోగా అందజేయాలన్నారు. ఆయా మండలాల నుంచి వచ్చిన దరఖాస్తుల నుంచి 25 మందిని న్యాయ సేవా కార్యకర్తలుగా ఎంపిక చేస్తామన్నారు. వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. శిక్షణ పొందిన తర్వాత ఆయా మండలాల పరిధిలో న్యాయ సేవా కార్యకర్తలుగా పనిచేయుటకు గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్, ఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థులు, న్యాయ విద్య అభ్యసించేవారు, దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు, ఇతర సాంకేతిక ఉత్తీర్ణత పొందినవారు ఫిబ్రవరి 4వ తేదీ లోగా పెద్దాపురం కోర్టు కాంప్లెక్స్‌లోని న్యాయ సేవాధికార సంఘంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు.

ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని నరసింగపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పిఠాపురం రూరల్ పోలీసులు ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ గుణశేఖర్ మాట్లాడుతూ ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థినులను ఆకతాయిలు ఎటువంటి ఇబ్బందులు గురి చేసినా ఉపాధ్యాయులు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. సోషల్ మీడియాను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. తెలియని లింక్స్, వెబ్ సైట్స్ జోలికి ఏమాత్రం వెళ్ళకుడదన్నారు. గుడ్ టచ్ -బాడ్ టచ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ గుణశేఖర్

'నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేను'

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని మాజీ మంత్రి, వైసిపి నాయకుడు ముద్రగడ పద్మనాభం అన్నారు. గురువారం మండలంలోని లంపకలోవ గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తనయుడు గిరిబాబును నియోజకవర్గ ప్రజలు ఆదరించాలని అన్నారు. వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు చూపిస్తున్న అభిమానంను మరచిపోలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జల్లిగంపల ప్రభాకర్ రావు, పంది రాజా, దలే చిట్టిబాబు, బంకు శ్రీను, చక్కపల్లి బాజ్జీ పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ముద్రగడ

ఉప్పాడలో వాహన తనిఖీలు

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

ఉప్పాడ రింగ్ రోడ్డు సెంటర్లో పోలీసులు గురువారం ద్విచక్ర వాహనాలు తనిఖీ చేశారు కాకినాడ వైపు వెళ్తున్న ద్విచక్రవాహనదారులను ఆపి హెల్మెట్ లేకుండా వెళ్లవద్దని సూచించారు. రెండోసారి హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని కౌన్సిలింగ్ ఇచ్చారు. హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకో అనే నినాదంతో తనిఖీలు చేస్తున్నామ ఎస్‌ఐ వెంకటేష్ తెలిపారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1.33 కోట్లు

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి హుండీల ఆదాయం రూ.1.33,16,044 లభించింది. గురువారం కొండపైన కార్య నిర్వహణాధికారి వి.సుబ్బారావు, ఛైర్మన్ ఐవి.రోహిత్ సమక్షంలో అధికారులు గత 30 రోజుల్లో హుండీల్లో వేసిన భక్తులు కానుకలను లెక్కించారు. ఈ లెక్కింపులో నగదుతో పాటుగా 62.200 మిల్లీగ్రాముల బంగారం, 525.700 గ్రాముల వెండి, పలు దేశాలకు చెందిన కరెన్సీ లభించినట్లు అధికారులు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అధికారులు, వివిధ విభాగాల ఎఇలు, పర్యవేక్షణ అధికారులు, వ్రత పురోహితులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

నగర ప్రగతిపై సిఎం ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - కాకినాడ

నగర ప్రగతిపై సిఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు గురువారం ఓ ప్రకటనలో కోరారు. కాకినాడ నగర పాలక సంస్థకు చెందిన నిధులను వాడుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని తిరిగి చెల్లించకుండా అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేవలం ఇంటి పన్నుల ఆదాయంతో పాలన సాగించడం అధికారులకు కష్టతరంగా మారిందన్నారు. 8 విలీన గ్రామాలతో ఎన్నికలు పూర్తి చేసి స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కాలపరిమితిని మరో రెండేళ్లకు గడువు పెంచడం ద్వారా నగరానికి నిధులు సమకూరే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వెట్లపాలెం విద్యుత్ సబ్ స్టేషన్‌లో 11 కెవి ఫీడర్లు, డిఎస్‌ఎ ఫీడర్, వేట్లపాలెం సబ్ స్టేషన్, వేట్లపాలెం ఇండస్ట్రియల్ ఏరియా, తిమ్మాపురం పనసపాడు సబ్ స్టేషన్ పరిధిలో చేపట్టే మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. ఫలితంగా ఉండూరు గ్రామం ఇండస్ట్రియల్ ఏరియా, వికె.రాయపురం, అచ్చంపేట, పనసపాడు, కొప్పవరం గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అన్నారు.

నేడు పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నేటి ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆమె కోరారు.

కార్టూ'నిజం'



రహదారి భద్రతపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - కాకినాడ

రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా స్థానిక అచ్చంపేట జంక్షన్‌లో గల మెడికవర్ హాస్పిటల్‌లో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ రహదారి ప్రమాద బాధితులకు సహాయం చేయడం అందరి బాధ్యత అన్నారు. రహదారి ప్రమాదాల్లో గంటకు ఒకరు చొప్పున బలి అవుతున్నారన్నారు. రహదారి పైన ప్రమాదం జరిగినపుడు, ప్రమాద బాధితులను రక్షించడంలో మొదటి 60 నిమిషాలు ప్రమాద తీవ్రతను తగ్గించడానికి, మరణాలు తగ్గించడానికి చాలా కీలకమైన సమయం అన్నారు. రహదారి ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతంలో ఆసుపత్రికి తీసుకెళ్లాలని అన్నారు. రహదారి ప్రమాదాల్లో సహాయం చేసే వారికి రక్షణ కల్పించడానికి భారత ప్రభుత్వం నూతన చట్టం తెచ్చిందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ సెంటర్ హెడ్ శుభాకరరావు మాట్లాడుతూ రహదారి ప్రమాద భాధితులకు సహాయకారిగా వచ్చిన వ్యక్తిని హాస్పిటల్ సిబ్బంది కానీ యాజమాన్యం కానీ మెడికో లీగల్ విషంలో లేదా వైద్యానికి అయ్యే ఖర్చుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందికి గురి చేయరని తెలిపారు. ప్రముఖ ఎమర్జెన్సీ విభాగ వైద్యులు డాక్టర్ జయప్రకాష్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే ఆ బాధితుడికి అత్యవసర మైన వైద్యం అందించాడనికి, దగ్గరలో ఉన్న హాస్పిటల్స్‌కి వెంటనే తరలించి ప్రథమ చికిత్స చేయించి బాధితుడిని ప్రాణాపాయం నుంచి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పద్మావతి, డాక్టర్ జయ ప్రకాష్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ రామ్, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైద్యులు, అధికారులు

రికార్డులను పరిశీలిస్తున్న డిఆర్‌డిఎ పీడీ వెంకటలక్ష్మి

గోసాలల నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి - రౌతులపూడి

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గోశాలల నిర్మాణాలను వేగవంతం చేయాలని డిఆర్‌డిఎ పీడీ అడపా వెంకటలక్ష్మి ఆదేశించారు. గురువారం మండలంలోని మలగపూడి, బంగారయ్య పేట గ్రామాల్లో నిర్మిస్తున్న గోసాలలను ఆమె పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణాల పూర్తి చేసి గోసాలలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మండల వ్యాప్తంగా 36 గోశాలలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ములగపూడి పెద్ద చెరువులో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ప్రతి కూలీకి దినసరి వేతనం రూ.300 అందేలా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో సర్పంచ్ తమరాల సత్యనారాయణ, ఎపిడి జగదాంబ, ఎపిఒ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మహిళ చేతిలో వృద్ధి దారుణ హత్య

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని డైరీ ఫార్మ్ సెంటర్ స్వర్ణాంధ్ర కాలనీ టిడ్కో గృహాల సముదాయంలో దారుణం చోటుచేసుకుంది. ఒక మహిళ కత్తితో దారుణంగా ఒక వృద్ధిని పట్టపగలు హత్య చేసింది. స్థానిక పోర్టు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రావులపాలెం ప్రాంతానికి చెందిన గుడాల చంద్రశేఖర్ (30) అవివాహితుడు తిరుపతి ప్రాంతానికి చెందిన లావణ్య ఇద్దరు గత కొంత కాలం క్రితం వరకు సహజీవనం చేసేవారు. అయితే లావణ్య చంద్రశేఖర్‌ను వదిలిని వేరే వ్యక్తితో టిడ్కో గృహాల సముదాయంలో ఫ్లాట్ నెంబర్ సి బ్లాక్ 28లో నివాసం ఉంటున్నారు. అయితే విషయం తెలుసుకున్న చంద్రశేఖర్ గురువారం లావణ్య వద్దకు వచ్చి నిలదీయడంతో వివాదం చెలరేగి లావణ్య కత్తితో దారుణంగా నరకడంతో చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అనుమానాస్పద మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక డైరీ ఫార్మ్ సెంటర్ సంజయ్ నగర్ ఎఎంజి స్కూల్ రోడ్డు దిబ్బలో గుర్తుతెలియని వ్యక్తి (30) మృతి చెందిన సంఘటనపై పోర్టు పోలీసులు అనుమానాస్పద మతిగా కేసు నమోదు చేశారు. పోర్టు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున 5 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి రక్తపు గాయాలతో నడుచుకుంటూ వచ్చి రోడ్డుపై పడి మృతి చెందడం జరిగిందన్నారు. ఈ విషయమై స్థానిక పోలీసులకు ఏడు గంటలకు సమాచారం రాగా స్థానిక విఆర్ఒ సోమరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మృతిని తలపైన, గుండెపైన బలమైన గాయాలు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

రైలులో చోరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సామర్లకోట

లింగంపల్లి నుంచి సామర్లకోట గౌతమి ఎక్స్‌ప్రెస్ రైల్లో వస్తుండగా బ్యాగులో పెట్టిన బంగారు గాజులు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని స్థానిక రైల్వే పోలీస్ స్టేషన్లో గురువారం బాధితురాలు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల జిఆర్‌పి నగరంకు చెందిన చక్రవర్తుల షణ్ముఖరాణి బుధవారం రాత్రి లింగంపల్లిలో గౌతమి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి గురువారం సామర్లకోటకు చేరుకున్నారు. అయితే రైలులో నిద్రకు ఉపక్రమించే ముందు చేతికున్న బంగారు గాజులను బ్యాగులో పెట్టుకున్నట్లు తెలిపారు. సామర్లకోటలో రైలు దిగిన తర్వాత బ్యాగులో చూడగా బంగారు గాజు కనిపించలేదని ఆమె ఫిర్యాదు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 35 కేసుల నమోదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం ట్రాఫిక్ డిఎస్‌పి ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. 35 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఏజెఎఫ్‌సిఐ మెజిస్ట్రేట్ రమ్య నిందితులకు వివిధ శిక్షలు విధించారు. మొత్తం 35 మందిలో 34 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారు. ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష విధించారు.

రోడ్డు ప్రమాదంలో విఆర్‌ఎకు గాయాలు

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేటలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విఆర్‌ఎకు గాయాలయ్యాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ గురువారం తెలిపారు. నేదురుపల్లం విఆర్‌ఎ బీర పెద సత్యనారాయణ అంబాజీపేట నుంచి మోటారు సైకిల్ పై ఇంటికి వెళుతున్నారు. ఆ సమయంలో ఒక ప్రయివేటు బ్యాంకు ఎదురుగా లారీ వెనకకు వస్తూ అతనిని ఢీకొట్టడంతో గాయాలు అయ్యాయి. దీంతో విఆర్‌ఎ అమలాపురం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌వి.స్వామి

లైసెన్సులు లేని హోటళ్లపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

లైసెన్సులు లేని హోటళ్లపై చర్యలు తీసుకోవాలని ఏపీ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌వి. స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ హోటల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సమావేశం మణిగిప్స్ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్నామన్నారు. స్విగ్గీ, జొమోటో సంస్థలు దళారీగా ఉండి వినియోగదారులను దోపిడీవదమే కాకుండా హోటల్స్ యజమానులను అతి తక్కువ కమిషన్ మాత్రమే ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయా సంస్థలపై దేశవ్యాప్తంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. హోటల్స్ నుంచి ఫుడ్ ఆర్డరు బాయ్ కట్ చేయాలని తీర్మానం చేశామని తెలిపారు. రాత్రి 12 గంటల వరకూ హోటళ్ల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సమావేశంలో ఏపి హోటల్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.రమేష్, కోశాధికారి ఇవి.పూర్ణచంద్, నాగరాజు, మూర్తి చిత్తూరి, సిహెచ్. రత్నగిరిదారాధ, వై.వెంకటేష్, వివిధ వర్గ పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా పలు ప్రాంతాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కాకినాడ** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో గాంధీ చిత్రపటానికి సంస్థ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బివిఎమ్ నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ యూనిట్‌ను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఐడియల్ డిగ్రీ కళాశాలలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపల్ డాక్టర్ టి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఐడియల్ డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పి చిరంజీవిని కుమారి, సి పోర్ట్స్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటర్ ఆఫీసర్ ఎం.మురళీధర్, జెఎన్‌టియుకె ప్రొఫెసర్ డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్ మాట్లాడారు. 'నాటి స్వతంత్ర సమరయోధుల ఆశయాలు నాడు- నేడు' అనే అంశంపై జరిగిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.జహావర్ అలీ, సయ్యద్ సలార్, చింతపల్లి సుబ్బారావు, పలివెల వీరబాబు, డాక్టర్ జి.సత్యమూర్తి, కె.గోరీ నాయుడు, అయ్యగారి వెంకటేష్, పి.పద్మజావాణి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.స్టీవెన్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** మండలంలోని వలసపాకలలో సిఐటియు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి టి.రాజా, సిఐటియు సీనియర్ నాయకులు సిహెచ్.అజయ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.సత్యనారాయణ, బి.రాంబాబు, పి.సాల్మన్‌రాజు, ఒ.కాటుబాబు, పి.దుర్గారావు, ఎం.శ్రీను, పి.నూకరాజు, ఎ.శ్రీను, డి.త్రిమూర్తులు, నూకరాజు, సివిల్ అండ్ మెకానిక్ యూనియన్ నాయకులు ఎస్.రాము, ఎస్.భద్రం పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అన్న క్యాంటీన్ వద్ద అన్నదానంకు సంబంధించి భోజన టిక్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఆర్యవైశ్య సంగం అధ్యక్షుడు కేతవరపు కృష్ణ, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్, కేదారిశెట్టి గుప్తా, చిట్టూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే గోకివాడలో మద్యం మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా నాయకులు వేమగిరి. తలుపులయ్య ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెల్లూరి సూర్యకుమారి, వేమగిరి మరియమ్మ, వేమగిరి చిన్నారి, చెల్లూరి ప్రేమలత, వేమగిరి గౌరి, వేమగిరి రాజేంద్ర కుమార్, వేమగిరి భవాని, వేమగిరి మరియ, వేమగిరి పాప పాల్గొన్నారు. **పెద్దాపురం** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జ్యోస్యుల కృష్ణబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరపరపు శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, చింతల సత్యనారాయణ, మరిడియ్య, నీలపాల సూరిబాబు, రొంగల వీర్రాజు, దారపురెడ్డి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే రెవెన్యూ డివిజనల్ కార్యాల యంలో గాంధీ చిత్రపటానికి ఆర్‌డిఒ శ్రీరమణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఎఒ మాధవరావు, డిటి భాను కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. **తాళ్లరేవు** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు సెంటర్‌లో శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షులు కుర్మదాసు భారతి, కార్యదర్శి చెక్కా సువర్ణ, కోశాధికారి వరదా జయశ్రీ, ఈ క్లబ్ అధ్యక్షులు పసలపూడి విశ్వనాధం, తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్యలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆదిత్య ప్రతినిధులు

పిఠాపురంలో నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘీయులు

కాకినాడ రూరల్‌లో నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

పెద్దాపురంలో నివాళులర్పిస్తున్న నాయకులు

యానాం వార్తలు

సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖ అధికారి లక్ష్మణప్రవీణ్

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి - యానాం

మొదటిసారిగా సిబిఎస్ఇ విధానంలో 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మొదటిసారిగా సిబిఎస్ఇ విధానంలో 10వ తరగతి పరీక్షలు జరుగుతున్నాయని, విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడంలో తల్లిదండ్రుల సహకారం అవసరమన్నారు. ప్రతి రోజు అదనపు తరగతులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు క్రమశిక్షణతో హాజరయ్యేలా చూడాలని కోరారు. ఈ నెల 15వ తేదీనుంచి పరీక్షలు మొదలవుతున్నాయని తెలిపారు. నూరు శాతం ఫలితాలు సాధించేందుకు, ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కమిడి ప్రభాకర్, మంచాల రాజారావు, కె. గంగరాజు, పి.సత్యనారాయణ, టి. సుబ్రహ్మణ్యం,ఎం.హెచ్.సుధాకర్, మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సమాచార శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బొటానికల్ గార్డెన్, ఫెర్రీ రోడ్‌లో గల ఆయన విగ్రహాలకు యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునుస్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పిడబ్ల్యూడి ఇఇ చంద్ర శేఖర్, మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ.శేరు నూకరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఫిజియోథెరిపీతో ఇంటి వద్దే వైద్యం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మందులతో కాకుండా ఫిజియోథెరపీ ద్వారా దీర్ఘకాలిక రోగాలకు ఇంటి వద్దే వైద్యాన్ని అందించవచ్చునని నిమ్స్ వైద్యులు డాక్టర్ బి.రమేష్, డాక్టర్ సంతోష్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫిజియోథెరఫీపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు ఇంటి వద్దే ఫిజియోథెరపీ ద్వారా వైద్యం ఏ విధంగా చేసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.స్వప్న, పంచాయతీరాజ్ జెఇ విద్యాసాగర్‌కుమార్, సచివాలయాల హెల్త్, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎపిజిఇఎ సమావేశానికి ఆహ్వానం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఫిబ్రవరి 2న కాకినాడ అంబేద్కర్ భవనంలో జరిగే ఎపిజిఇఎ తృతీయ కౌన్సిల్ సమావేశానికి హాజరు కావాలని సంస్థ ప్రతినిధులు ఎంపిడిఒ డి.శ్రీలలితను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎపిజిఇఎ నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జర్నలిస్టును పరామర్శించిన ఎంఎల్ఎ దాట్ల

ప్రజాశక్తి - తాళ్లరేవు

భార్యా వియోగంతో బాధపడుతున్న జర్నలిస్టు ఊడా వెంకటరమణను గురువారం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పరామర్శించారు. వెంకటరమణ భార్య హిమావతి చిత్ర పటానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, డిసి ఛైర్మన్ వేగేశ్న భాస్కర రాజు, మార్కెటింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, నాయకులు మందాల గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ తెలుగు సదస్సులో చిన్నోడు

ప్రజాశక్తి - పిఠాపురం

మద్రాస్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించిన అంతర్జాతీయ తెలుగు సదస్సులో పట్టణానికి చెందిన ప్రముఖ కవి విమర్శకులు, రచయిత చిందాడ చిన్నోడు పాల్గొని 'బ్రహ్మర్షి ఉమర్ ఆలీషా సాహిత్యం- బహుముఖీనత' సదస్సులో 'డాక్టర్ ఉమర్ ఆలీషా వారి ఖండకావ్యములు - సామాజిక సందేశం" అనే అంశంపైన పత్ర సమర్పణ చేశారు. జనవరి 28వ తేదీన జరిగిన అంతర్జాతీయ సదస్సుకు చిన్నోడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిన్నోడుని మద్రాస్ తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి, సదస్సు సంచాలకులు ఆచార్య విస్తాలి శంకర్‌రావు సత్కరించారు.

హెల్మెట్ ధారణపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం కాకినాడలో హెల్మెట్ ధారణపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలతో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే ఇటువంటి దురదృష్టకర సంఘటనల నుంచి బయటపడవచ్చునని అన్నారు. సిఐ ఎన్.రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ఆదిత్య విద్యార్థులు చేస్తున్న కృషిని అభినందించారు. తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించడంతోపాటు, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్ క్యాంపస్ లైఫ్ మేనేజ్‌మెంట్ ప్రో వి.సత్యనారాయణ, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ బిహెచ్‌వి.వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.రాంబాబు, జూనియర్ మేనేజర్ అఫియానాజర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5 వరకూ దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పెద్దాపురం, జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో గీత కులాల వారికి మద్యం షాపుల కేటాయింపునకు ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలో ఒకటి, గండేపల్లి మండలంలో ఒకటి, జగ్గంపేట మండలంలో ఒకటి గీత కులాల వారికి మద్యం షాపులు కేటాయించబడ్డాయన్నారు. ఈ షాపులకు దరఖాస్తు చేసుకునే వారు నాన్ రిఫెండబుల్ ఫీజు రెండు లక్షలతో పాటు, నేటివిటీ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఉపకుల ధ్రువీకరణ పత్రంతో పాటు ఆధార్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అగ్నిప్రమాద బాధితునికి ఎంఎల్ఎ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తొండంగి

మండలంలోని బుచ్చియ్యపేటలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానిక ఎంఎల్ఎ యనమల దివ్య గురువారం ఆర్థిక సాయాన్ని అందించారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక సహకారం అందజేయాలని అధికారులను ఆదేశించారు.

ఎఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

విద్యార్థులతో యాజమాన్యం ప్రతినిధులు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ప్రతి విద్యార్థి అందిపుచ్చుకోవాలని నాగాలాండ్ ఎన్ఐటి ప్రొఫెసర్ డాక్టర్ బి.నాగరాజు పిలుపునిచ్చారు. పటవలలోని పైడా గ్రూప్ ఇంజనీరింగ్ కళాశాలలో గత నెల రోజులుగా 'ఇంజనీరింగ్ విద్యలో కోడింగ్ స్కిల్స్ ఆవశ్యకత' అనే అంశంపై జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మాట్లాడారు. టెక్నాలజీ వినియోగం పెరిగిన కారణంగా ఉద్యోగం సాధించడం చాలా సంక్లిష్టంగా మారిందని, జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఎంపిక విధానంలో పెను మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ యొక్క వినియోగం పెరుగుతున్న కారణంగా దానికి అనుబంధంగా ఎలాంటి నైపుణ్యాలు అవసరం అనే దిశగా కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విద్యార్థులకు మెలకువలను, కోడింగ్ స్కిల్స్‌ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నాగాలాండ్‌లోని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తో ఎంఒయు దిశగా అడుగులు వేస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ సత్య శ్రీరామ్ తెలిపారు. త్వరలో కళాశాల ప్రాంగణంలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లాబొరేటరీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ వీరభద్రరావు, డిడి.రవీంద్ర రెడ్డి, ప్రిన్సిపల్ సూర్యప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ రవి కుమార్, రీసెర్చ్ హెడ్ వంశీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - గండేపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ నాతి బుజ్జి

గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపిపి చల్లగళ్ల దొరబాబు సూచించారు. గురువారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన సమస్యలు లేదా అవసరాలు ఏమైనా ఉంటే పాలకవర్గం దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయా సమస్యలను ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. భూ సర్వే సంబంధిత సమస్యలు, కరెంటు పోల్స్ అవసరత, సోలార్ విద్యుత్ కొరకు బ్యాంకు లోన్స్ ఇప్పించాలనీ, సారా తయారీదారులపై చర్యలు తీసుకోవాలనీ, రామచంద్రాపురం నుంచి గండేపల్లి తిరిగే ఆర్‌టిసి బస్సును సర్వీసును పున్నరుద్ధరించాలనీ కోరారు. మండల పరిషత్ బడ్జెట్ వివరాలను ఎంపిడిఒ నాతి బుజ్జి వివరించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి బిట్ర వెంకటలక్ష్మి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణను అమలు చేయాలి

ప్రజాశక్తి - కరప

ఎస్‌సి వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఫిబ్రవరి 5న హైదరబాద్‌లో జరిగే వెయ్యి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు చాట్ర ఇమ్మానుయేలు, తాతపూడి అప్పారావు మాట్లాడారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎస్‌సి వర్గీకరణను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు సవరపు సత్తిబాబు, మందపల్లి దేవానందం, ఉందుర్తి ప్రకాశ్, పలివెల చిన్నారావు, కటకం వీర్రాజు, మందపల్లి శ్రీను, మందపల్లి మాచిరాజు, రాయి చిన్న, తదితరులు పాల్గొన్నారు.

కుష్టుపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

లెప్రసీపై అవగాహన కలిగివుండాలని పిహెచ్‌సి వైద్యులు సునీత మెర్సి అన్నారు. గురువారం మండలంలోని తాటిపర్తి, వన్నెపూడి, చిన జగ్గంపేట జడ్‌పి పాఠశాల్లో లెప్రసీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లెప్రసి రోగులను గుర్తించి వారికి సరైన సమయంలో చికిత్స అందించి కుష్టి వ్యాధి నిర్మూలన దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు గుంటక శ్రీనివాస్, భాష, రజిమ్ బీమ్, హెల్త్ అసిస్టెంట్ ఎ.సత్తిబాబు, బి ఎ న్ ఎ న్ . గీ త ,
ఉ పా ధ్యా య ు ల ు ,
విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1ST ADDITIONAL. SENIOR CIVIL JUDGE : KAKINADA
E.A. No. 57 of 2024 in O.S.No. 238 of 2014

Between:
Bodiredla Padmavathi ...Decree Holder/Plaintiff
and
1] Batchu Chandra Sekhar [Died].
2] Batchu Dhanalakshmi,
3] Batchu Divya. ...Judgment Debtor/Defendant.

To:
2) **Smt. Batchu Dhanalakshmi,** W/o. Late Batchu Chandra Sekhar, [PC No. 3206] [Died], D.No. 2-462-1, Bapannadora Colony, Ramanayyapeta, Kakinada, Kakinada District.
3) **Batchu Divya,** D/o. Late Batchu Chandra Sekhar [PC No.3206] [Died], Door No. 2-462-1, Bapannadora Colony, Ramanayyapeta, Kakinada, Kakinada District.

పై నెంబర్ అమలు గ్రంధం నందు జేడ్జిమేంట్ డేబిటార్స్ / ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టువారు నుండి సమన్లు పంపించిననూ పుచ్చుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావునా సదరు ప్రతివాది అయిన మీరు **ది. 18-02-2025 వ తేదిన ఉదయం గం. 10.30 ని॥లకు** పైన ఉదహరించిన శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న శ్రీ కోర్టు వారికి తెలియపరుచు కోనవలేను, లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమునందు విచారించి తీర్మానము చేయుదురు అని యిందుమూలముగా తెలియజేయడమైనది.

పలివెల వెంకటేశ్వరరావు, B.Com.,B.L.
అడ్వకేట్, డోర్ నెం. 1-12-5, మిలిటరీ రోడ్,
కాకినాడ భానుగుడి జంక్షన్ దగ్గర, కాకినాడ.
ది.30-1-2025 సెల్: 98488 48152

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No.545/2024

Between:-
Pamu Babu Rao ...**Plaintiff**
And
1. Palukuri Srinivass Rao, S/o. Suryanarayana, Hindu, aged about 55 years, D.No. 4-86, Panchayat Street, Veeravaram Village, Kadiyam Mandal, East Godavari District. Presently (residing at D.No.104-7-485, Adarsa Nagar, Hukumpeta, Rajamahendravaram Rural,E.G.Dt
2. Palukuri Seetha Mahalakshmi. W/o. Palukuri Srinivasa Rao, Hindu, aged about 45 years, D.No.4-86, Panchayat Street, Veravaram Village, Kadiyam Mandal, East Godavari District. Presently residing at D.No.104-7-485, Adarsa Nagar, Hukumpeta, Rajamahendravaram Rural,E.G.Dt ...**1,2,Deffendants**

పై నంబరు దావాలో 1,2, ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున ది.**06-02-2025**సం॥రం తేదీ ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అవధానుల సుబ్బారావు
రాజమండ్రి అడ్వకేట్
ది.30-01-2025 రాజమండ్రి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No.105/2023

Between:-
State Bank of India, Rep by its Branch Manager, Divancheruru Branch, Rajamahendravaram Rural ...**Plaintiff**
And
Jami Murali Mohan Son of Rama Rao, Hindu Aged 44 years, LDC Employee,Primary Health Center, Maredumilli and residing at Flat No.101, Srvya Enclave,Bijapuri Township, Divancheruvu,Palacherla. ...**Deffendant**

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున ది.**10-02-2025**సం॥రం తేదీ ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది .

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవు ఉపేంద్రకుమార్
రాజమండ్రి అడ్వకేట్
ది.30-01-2025 రాజమండ్రి

మహారాజశ్రీ 7వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 1099/2023

Between:
Jaddu Leela Mrutyum Jaya, S/o. late Sriramulu, Hindu, aged 60 years, D.No. 36-27-2, Ballavari Street, Kotipalli Bus Stand Backside, Innispeta, Rajamahendravaram, E.G.District. ***...Plaintiff***
AND
Kavala Venkateswara Rao, S/o. Musalayya, Hindu, aged 58 years, Employee, Record Assistant, Government Boys High School, Kovvur, E.G.District. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 17-2-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎం.సూర్యమోహనరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
30-1-2025 సెల్:9494008816

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం సీతానగరం కాపురస్తులు గూడపటి వెంకట సత్యనారాయణ తండ్రి రమణ అనే నేను సీతానగరం నుంచి జగ్గంపేట వస్తుండగా సీతానగరంలో దస్తావేజు నంబర్ **671/1955** గల **2 సెంట్లు** భూమి కలదు. ఈ డాక్యుమెంట్‌లు పట్టుకొని జగ్గంపేట వస్తుండగా మార్గమధ్య పడిపోయినవి. వీటిపై ఎటువంటి లావాదేవీలు చేరిన చట్టరీత్యా నేరం. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి అందజేస్తారని కోర్తుఉన్నాము.

అడ్రస్
గూడపాటి వెంకట సత్యనారాయణ
సెల్ 8096843593

CHANGE OF NAME

I, BONDADA BALA MEHER SUREKHA, C/o. Bondada Uma Sankar, 68-09-03, Flat No. 1A, Srikrishna Nagar, SBI Officers Colony, Grand Sanman Apartment, Rajamahendravaram Urban, E.G. District, A.P., My name is changed name from **KORIMILLI BALA MEHER SUREKHA** (Old Name) to **BONDADA BALA MEHER SUREKHA** (New Name). Hence forth being called **BONDADA BALA MEHER SUREKHA,** C/o. Bondada Uma Sankar, for all purpose.

దస్తావేజులు పడిపోయినవి

తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం మీనానగరం గ్రామానికి చెందిన మేక పాపయమ్మ వైఫ్ ఆఫ్ వెంకటేశ్వరరావు. మరియు బెజవాడ సూర్రావు కలిసి ఉమ్మడిగా **21 తేదీ ఏడో నెల 1981** సంవత్సరం తాము తంగెళ్ల ధనలక్ష్మి నుండి ఆర్ ఎస్ నెంబర్ **379/1 లో** ఎకరం**1=35** సెంట్లు భూమిని దస్తావేజు నెంబర్ **1215/1981** యొక్క కొనుగోలు చేసి ఉన్నాము. సదరు దస్తావేజులు మా ఇంటి నుండి జిరాక్స్ తీసుకునే నిమిత్తం చాగల్లు వెళ్లచుండగా దస్తావేజులు దారి మధ్యలో పడిపోయినవి. ఎంత వెతికిన దొరకలేదు. కావున దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కి తెలియజేయవలసిందిగా కోరుచున్నాము.

మేక పాపయమ్మ
W/o. వెంకటేశ్వరరావు
మీనా నగరం, సెల్: 9949297256

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ & రూరల్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటు
రి.క.నెం.1/2025 గ్రామపంచాయతీ కార్యాలయము, ఎ.అన్నవరం Dt.: 24-01-2025

టెండర్ నోటీసు

ఇందుమూలంగా శంఖవరం మండలం - ఎ.అన్నవరం గ్రామ పంచాయతీలో ది. 14-02-2025వ తేదీ మధ్యాహ్నం 2.00ల సమయం నందు శంఖవరం మండలం, ఎ.అన్నవరం గ్రామ పంచాయతీకి చెందిన పాత బస్టాండు వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్‌పై మొదటి మరియు రెండవ అంతస్తులలో వ్యాపారం చేసుకొనుటకు ఆసక్తిగల వ్యక్తులు నుండి 15 సం॥లు కాలం వరకు లీజుకు తీసుకొనుటకు సీల్డ్ టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 4.00లకు టెండరుదారుల సమక్షంలో తెరిచి ఎక్కువ అద్దె చెల్లించు ఆసక్తి యున్నవారికి గ్రామ పంచాయతీ తీర్మానం. శ్రీ జిల్లా పంచాయతీ అధికారి వారి అనుమతులకు లోబడి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులో అతికించిన అన్ని షరతులుకు లోబడి అప్పగించబడును. గ్రామ పంచాయతీ ఆదాయం మెరుగు పరిచే ఉద్దేశంతో ఈ ప్రకటన చేయడమైనది. సీల్డ్ టెండర్లు వేయువారు డిపాజిట్స్‌ను అదేరోజు టెండరు వేయుటకు ముందుగా చెల్లించి ప్రస్తుత భవనంలను షరతులు చూసుకొని సీల్డ్ టెండర్లు దాఖలు చేయవలెను.

సం/- **శెట్టిబత్తుల కుమార్‌రాజా**
సర్పంచ్, గ్రామ పంచాయతీ,
ఎ.అన్నవరం, శంఖవరం మండలం,

సం/- **వాడ్రేవు చక్రవర్తి**
పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-1
గ్రామ పంచాయతీ, ఎ.అన్నవరం,